

# ప్రెసిడెంటు లక్ష్మీకాంతం

చాగంటి సోమయాజులు

పంచాయితీబోర్డు ప్రెసిడెంటు నయాన
మన వూరు పట్నమే అయితే చైర్మ
అంతటి వాన్నన్నమాట. ప్రెసిడెం
కాగానే దండలేంటి ఒక పాతిక మె
పడ్డాయి. కారంతా పూలదండలతో
ఇక్కిలి పేర్లతో నిండిపోయింది.
ఆడమనిషి వరదా ఇంతా అంతా కా
డ్రైవరు దండలన్నీ తెచ్చి సావిట్లో
కాడు. మా ఆడమనిషి దండలన్నీ వి
మా మంచం నిండా పరిచింది.

"ఇవాళ మనం నిజంగా పూలపా
మీద పడుకుంటాం" అన్నది. దాని
ఎకి పెట్టుకొన్నాము. ఇన్ని దండలూ గ
వాన్నిచ్చినా రండుగే కదా! మా ఆడమ
వాటిని కమిలేటట్లు చేసింది.

మేమింతవాళ్ళమవుతామని కల్లో అన
లేదు. అమ్మదమ్ములు చెప్పేపని
మాటలు కష్టమనిపించి ఇల్లువొదిలి
పోయాను. అప్పుడు నాకు పదము
ఏళ్ళు. అప్పటికప్పుడే అన్నం పాళ
వార్చడం, కూరలు, పప్పుదప్పళం ఫ
చెయ్యడం నేర్చుకొన్నాను. బజ్జిలకు అ
కాయ తరిగితే వేనే తరగాలి. వంట
ఎంతయినా వరదాగా చేసేవాణ్ణి.
విస్తరాకంటే వచ్చేవాన్ని. అక
అన్నాని తిరస్కరించి జానెడంత
కోసుకోలేవా అని దౌడాయించేను

ఎన్నివూళ్లు తిరిగానో, ఎన్నిర
పనులు చేశానో, మొత్తానికి ఎన్న
"లేదు" అన్నమాట జాతకానికి
అంటే మనవూరు చేరడం వొంటి దికి
వద్దామనేళ్లు రావడం ఒక్కమారయింది.

మీకెవరూ ఎరగరు. మనవూ ఆ
రోజుల్లో సారాపాక కెదురుగా కాపీ
హోటలు. అక్కడ వంటమనిషిగా
కుదురుకున్నాను. ఆ దుకాణం కామ్రది,
అతను తిండిపెట్టి పదిహేను రూపాయ
లిచ్చేవాడు. రెండు సంవత్సరాలకల్లా
నిలవచేశాను. నారేఖ బయలుపడ్డాది.




నా అదృష్టానికల్లా ఇద్దరు కారణం. వాళ్ళకి ఆజన్మాంతం కృతజ్ఞుణ్ణి. ఇద్దర్లో మొదటిది ఒక ఆడది. రెండోది ఓ గొల్లవాడు.

గొల్లవాడు అభయహస్త మిచ్చాడు. "మూడురోడ్ల మధ్యని హోటేలు పెట్టండి. పడ్డపాలూ, పెరుగు నేను సప్లీచేస్తాను. మీకు నష్టం రాదు. డబ్బు అందినప్పుడల్లా కరకటుగా పారేయంచి" అన్నాడు.

ఆడమనిషి సారాదుకాణంలో ఉండే గమళ్ళది. అదంటే సారాకొట్టుకొచ్చే అందరికీ రంగే. దానికి నేనంటే రంగు. మొదట్లో అందరిలాగే నేనూ డబ్బుమేపే దాంతో వెళ్లేవాణ్ని. అందర్నీ బుట్టలో వేసుకొన్నట్టు నన్ను వేసుకోబోతూ అదే నాబుట్టలో పడ్డాది.

దానివల్ల నేను చెడిపోతున్నాననే అందరి అభిప్రాయం కానీ సరిగ్గా దానివల్లే నేను బాగుపడ్డాను. సారాకొట్టులో గుడిసేటుతో పొత్తేమిటి? దాంతో, చెడే అలవాట్లే సిద్ధమయాయి. ముందు దానింట్లో దూరడమే చెడ్డం. అక్కడితో ఆగిందా? అది సారా అమ్ముతుంది. తాగుతుంది. నాకూ అలవాటు చేసింది. కాని ఎన్నడూ తప్పతాగేది కాదు. తప్ప తాగనిచ్చేది కాదు. దాని పడి రాత్రి రోజూ రెండు గళాసులు. సారాదుకాణంలో సానిగాఉండి అదొక్కత్తే డబ్బు గణించింది. దాని దగ్గర డబ్బు మూలుగుతూ ఉండేది. సారా బలవంతపెట్టి అదే అలవాటు చేసింది. కాని నా పనికూడా రాత్రిరోజూ రెండు గళాసులే.

ఆగమళ్ళది అభయహస్త మిచ్చింది. "మూడురోడ్లమధ్య బ్రాహ్మణ భోజన కాపీ హోటేలు పెట్టండి. మూడువందలు కాదు. ఐదువందలైనా సరే మదుపు నేనిస్తాను." అన్నది.

మనవూరికి మునసబు కోర్టు రావడమేమిటి, నేను హోటేలు పెట్టడమేమిటి, రెండూ అలాగ్గా కలిసొచ్చాయి. నేను ఇలాగా అలాగా హోటేలు పెట్టేనా? మన వూరులాంటి చిన్న వూళ్ళల్లో ఎక్కడా ఆపాటి హోటేలు ఆరోజుల్లో లేదు. నేను దేశదిప్పకాయని. పనంతా తెలిసినవాణ్ని. కుర్చీలు టేబిళ్లు నిలువుటద్దాలు బోలెడంత సరంజాం కొన్నాను. పరిశుభ్రంగా పెట్టేవాణ్ణి. ఖచ్చితంగా డబ్బు పుచ్చుకొనేవాణ్ణి.

ఆరోజుల్లో పెద్దలు కాపీహోటల్లోకి రావడానికే ఇష్టపడేవారుకాదు, నామర్దా: పూటకూళ్ళ మెతుకులు బ్రాహ్మలకి ఆచారానికి పనికొచ్చేదికాదు. చేదస్తం! అలాంటి

పెద్దలంతా క్రమేణ ఆగిపోయారు. మేమ చేసేటిఫిన్ల కోసం తెల్లారీసరికి ఎంగిలాకుం మీదికి కాకుల్లాగ వాలేవారు. హోటల్లో యీగలు మూగే టేబిలు చుట్టూ చేరేవాళ్ళని చూస్తే నాకు ఎంగిలాకులమీది కాకుల జ్ఞాపకమొస్తాయి. మళ్ళా నేను హోటేలు యజమానిని! ఆ పెద్దలకి నాతో పరిచయం ఉందనుకోడం పెద్దగొప్ప. నేను రోడ్డుమీద కనబడితే చాలు "ఏమండో లక్ష్మీకాంతం గారూ" అంటూ హస్కు ప్రారంభిస్తారు. నాతో వాళ్ళకంత జోస్తీ ఉన్నాదని ఊళ్ళోవాళ్ళకి తెలియాలని వాళ్ళు పడేబాధ నాకు తెలుసు.



ఐదారేళ్ళయింది. మూడు రోడ్లమధ రెండు ఇళ్ళు కొన్నాను రెండూ విరగదీ హోటేలుకి పనికివచ్చేటట్లు కిందా, కాపర నికి పనికొచ్చేటట్లు మీదా పెద్ద మే కట్టాను.

బొంతో వూళ్ళో పెద్దల్లో నేనొకణ్ణయి పోయాను. మరి నాలుగేళ్ళకల్లా పె ప్రొప్రయిటరునయి పోయాను. ఊళ్లో తగుమనుష్యులం, పలుకుబడి కలవాళ్ళం, బాబులం అనుకొంటూన్న వాళ్ళకి ప పదిహేనువేల వరకూ ఇళ్ళమీదా నో మీదా బదుళ్ళు ఇచ్చాను. క్లబ్బు మెం ర్నయాను. అక్కడ కూచుని వాకీళ్ళు, డాక్టర్లతో సమానంగా పోకరు ఎవరాడి తగుమనిషి అనిపించుకుంటాడు.

ఇంతట్లో బోర్డుఎలెక్షనులు వొచ్చేయి. నన్ను బజారు పార్టీకి నిలబడమన్నార 'చెయ్యెత్తు' అంటే చెయ్యెత్తే 'మె మ్మే' లలో నేనొకణ్ని అవుతాను క అని వొద్దుకాక వొద్దన్నాను. విన్నార నిలబెట్టేరు. బోర్డులో కెళ్ళేక బోర్డు మెం బర్లలో నాకన్నా దద్దమ్మలు ఎంతమం ఉన్నారో అప్పుడు తెలిసింది. దిగితేకా లోతు తెలియదు. ఏమిటో అనుకున్నాను. రాచకీయాల్లో మప్పితే ఆడదానికి మనం చాలము. సీట్లోపడి కాళ్లూ చేతులూ కొట్టుకోడం మొదలిడితే యీత దానంతటకదే వొస్తుంది. తిగినతరవాత తెలివితేటలుండాలి కాని బుర్రలుతీసి బుర్రలు మార్చడం చాలా తేలిక. దానికి పెద్ద చదువుకొన్నాం అనుకొనే ప్లీడర్లు - డాక్టర్లకన్నా నాబోటిగాళ్ళే పనికొస్తారు. ఆ బొద్దు మీసాలాయ నున్నాడే అతనో మెంబరు. ఎంముకూ? బి. యల్. పాసయ్యాడు. కాని వృత్తపూల్: చదువుకొన్నవాళ్ళలోనే ఫూల్సు జాస్తీ!

ఇప్పుడు నాదగ్గరున్న ఆడమనిషిని చూస్తే మీరాశ్చర్యపోతారు. అది కట్టే చీరా, పెట్టుకొనే నగలూ, శరీరం నవనవా చూస్తూఉంటే నాకళ్ళకే ఆశ్చర్యం వేస్తుంది. దాని పేరు వెనక గమళ్ళ గంగమ్మ. ఇప్పుడు గంగాదేవి అని పిలుస్తాను. దానివల్లే నేనింత వాణ్ణయాను.

నాగంగ ఇప్పుడు రోజూ బ్రాందీ రెండు పెగ్గులేస్తుంది' ఎండవేళ దాహానికి ఒక ఐసులో పెట్టిన బీరుబుడ్డి కొడుతుంది: సరిగ్గా నాపనీ అంతే. *

---

## పాత పాట

ఒక పల్లె టూళ్లో గానసభలో గాయకుడిని ఓ పెత్తందారు సినిమా పాటలు పాడమనికోరాడు. ఆవిద్వాంసుడు విధిలేక 'మూగ మనసులు'లోని పాట పాడాడు 'ఇంకా పాతదిపాడండి' అన్నాడు పెత్తందారు.

'మాయాబజారు'లోని పాట అందుకన్నాడు విద్వాంసుడు.

'అబ్బే! ఇంకా పాతది' అన్నాడు.

కొంచంవిసుగు తోనే ఆపాట ఆపి 'బాలరాజు'లోది మొదలుపెట్టాడు.

'ఏం అనుకోక ఇంకా పాత పాట పాడండి, వినాలని ఉంది' అన్నాడు పెత్తందారు.

విద్వాంసుడికి ఒళ్ళుమండి పోయి, మాట్లాడ కుండా ఊరుకున్నాడు.

"పాడరేం"

"ప్రస్తుతం నేను పాడుతూనే ఉన్నాను. ఇది బాగా పాతపాట మొట్ట మొదటి మూకీ చిత్రంలోనిది" అని సమాధానమిచ్చాడు గాయకుడు.